నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1 శనివారం 08 జులై 2023

బెదిరింపులతో సమ్మెను విచ్ఛిన్నం చేయలేరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జులై 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మెపై పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ నుండి పంచాయితీ కార్యదర్శుల వరకు కార్మికులను బెదిరించి, వేధింపులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే సమ్మెను మరింత ఉధృతం అవుతుందని తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ సిహెచ్. లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సమ్మె ప్రారంభించి ఒక రోజు గడవకముందే ప్రభుత్వ ప్రోత్సాహంతో అధికారులు కార్మికులను బెదిరించి పోటీ కార్మికులను తెస్తామని,మిమ్మల్ని తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే తగిన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్మిక సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జేఏసీ రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

'బీజేపీ మతతత్వ రాజ్యం కూలిపోక తప్పదు'

నవతెలంగాణ- రామన్నపేట

లౌకికదేశంలో మతాన్ని ఆధారంగా చేసుకుని పాలన సాగిస్తున్న బీజేపీ మతతత్వ రాజ్యం పతనం కాక తప్పదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర జోస్యం చెప్పారు.శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ ప్రశ్నకు భయపడిన ఈ మోడీ ప్రభుత్వం మా నాయకుడు రాహుల్ గాంధీ పై కుట్రతో తప్పుడు కేసులు నమోదు చేయడం అంటే ప్రశ్నించే వ్యక్తులను అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రశ్న ఒక అనంతమైన శక్తి అని అది దేశ ప్రజలకు సందేశానిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ముందుకు నడుస్తుందన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రజల కోసం శాంతియుత పోరాట స్ఫూర్తిని కలిగించే విధంగా దేశ ప్రజలకు, శాంతి భద్రత లకు భంగం కలగకుండా పార్లమెంట్ సాక్షిగా మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జీర్ణించుకోలేని ప్రభుత్వం చివరికి ప్రజల యొక్క తీర్పుకు తలవంచక తప్పదన్నారు.

అడుగంటుతున్న... సాగర్ జలాశయం

- గతేడాది సమృద్ధిగా వర్షాలతో జలకళ
- గణనీయంగా పడిపోయిన నీటిమట్టాలు



వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు దాటింది అయినా వర్షాలు కురవడం లేదు అడపా దడపా జల్లులు మినహా వర్షాల్లేవు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అప్రకటిత విద్యుత్ కోతలకు తోడు అడుగంటిన భూగర్భజలాలు రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వానాకాలంలో నీరు సమృద్ధిగా లేక ఖరీఫ్ సీజన్ ఊపందుకు కోలేదు.తీరా సీజన్ నాటికి భూగర్భజలాలు అడుగంటి పోయాయి. రెండు, మూడు సంవత్సరాలుగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో సాగు నీటికి ఎలాంటి ఇబ్బందీ తలెత్తలేదు. ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నం గా పరిస్థితి తయారైంది.

నవతెలంగాణ -నల్గొండ

గతేడాది నవంబరులో సూర్యాపేట జిల్లాలో 2.77మీటర్ల లోతులో ఉన్న నీరు ఇప్పుడు 5.21 మీటర్ల లోతుకు పడిపోయింది. నల్లగొండ జిల్లాలో 4.12మీటర్ల నుంచి ఫిబ్రవరి ఆఖరి నాటికి 6.12మీటర్ల లోతుకు నీటిమట్టాలు పడిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3.09 మీటర్ల నుంచి 6.06 మీటర్లకు నీటిమట్టాలు పడిపోయాయి. వర్షాలు పడకపోతే భూగర్భజలాలు మరింత లోతుకు పడిపోయే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మూడేండ్లుగా లేనిది ఈ ఏడాది భూగర్భ నీటిమట్టాలు పడిపోవడం ఆందోళనకర పరిణామం.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు తాగునీటితో పాటు జంట నగరాల తాగునీటికి ప్రధాన జలవనరుగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం డుగంటి పోవడం ఆందోళన కలిగిస్తుంది. ప్రాజెక్టు కనీసం నీటి మట్టం 510 అడుగులు(133 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 519.90 అడుగులు(149 టిఎంసిలు)గా ఉంది.ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 590 అడుగులు(312 టీఎంసీలు). వానాకాలం వర్షాలు ఇంకా ఊపందుకోకపోవడం.. కృష్ణానది పరివాహకంలో భారీ వర్షాలు వరదలు కరువై సాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న నారాయణపూర్, ఆల్మట్టి, జూరాల, తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులలో సైతం నీరు కనిష్ట మట్టాలకు పడిపోవడంతో సాగర ప్రాజెక్టు నీటి నిల్వల కోసం ఇక వరుణుడి దయకు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

-ఎగుప్రాజెక్టు లలో

సాగర్ ప్రాజెక్ట్ ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులో 808.64 (33.575 టీఎంసీలు) నీటి మట్టం మాత్రమే ఉంది. సాగర్ ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు జంట నగరాల తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించనున్నారు. ఇందుకు కేవలం ప్రస్తుతం కనీసం మట్టానికి పైన పది టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది.మునుముందు భారీ వర్షాలు పడి కృష్ణానది ఎగువ ప్రాంతాల నుండి వరదలు వస్తేనే సాగర ప్రాజెక్టు నీటి నిల్వలు పెరిగే అవకాశం ఉంది. అప్పటిదాకా సాగర్ ఆయకట్టు కాలువలకు నీటి విడుదల చేసే పరిస్థితి లేకపోవడంతో వానాకాలం పంటల సాగు సన్నాహాలు ఆలస్యం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వానాకాల పంటల సాగును ముందుకు జరపాలని చెప్పినా అందుకు సాగర్ కాలువలకు నీటి విడుదల పరిస్థితి లేకపోవడంతో ఆయకట్టులో పంటల సాగులో జాప్యం అనివార్యమైంది. వాస్తవానికి సాగర్ ఆయకట్టుకు ఏటా జూన్ 15 నుండి వాన కాలం పంటలకు నీరు ఇవ్వాలని బోర్డు గెజిట్ పేర్కొంది. వర్షాల ఆలస్యం తో ఎక్కువగా ఆగస్టు సెప్టెంబర్ లోనే నీటి విడుదల సాగుతుంది. కృష్ణా నదికి సాధారణంగా ఆగస్టు సెప్టెంబర్ లలో వరదలు వస్తున్నందునా సాగర్ ప్రాజెక్టులో 536 అడుగుల నీటిమట్టం పాటించాలని గతంలో కృష్ణ బోర్డు ఉత్తర్వులిచ్చింది.వరదలు వచ్చేవరకు ఈ నీటిని ఉపయోగించుకోవడం తదుపరి వరదను సాగుకు విడుదల చేయడం బోర్డు ఉద్దేశమైనప్పటికీ ఆచరణలో ఆ నిబంధనకు రెండు రాష్ట్రాలు గండి కొడుతూ అధిక నీటిని వాడుకుంటున్నాయి. దీంతో వానాకాలం పంటల సాగుకు నీటి విడుదల చేయలేని పరిస్థితి ఉంది.



జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- సమ్మెకు మద్దతు తెలిపిన జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, బిల్ కలెక్టర్లు, కరోబార్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కొరారు. గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మిర్యాలగూడలో ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల అధ్వర్యంలో చేపట్టిన రెండవ రోజు నిరవదిక దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపి మాట్లాడారు. పీఆర్సీలో సూచించిన మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీఓ 60 మేరకు కనీస వేతనం అమలుపర్చడంతో పాటు, మల్టీపర్పస్ కార్మికుల పేరుతో తీసుకవచ్చిన జీఓ 51 ను రద్దు చేయాలని కోరారు. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయడంతో పాటూ 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో మాట్లాడి డిమాండ్లు సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం భాదకరమన్నరు. ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, గ్రామ పంచాయతీ కార్మిక సంఘ నాయకులు వీరయ్య, ఏసయ్య, బుచ్చయ్య, అనుక్, మట్టయ్య, కోటయ్య, రామాంజి,శ్రీను, సైదులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-మునగాల

రాబోయో ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం మునగాల మండల కేంద్రంలో మునగాల, నడిగూడెం, మోతె మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం ఎ న్నికలకు ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని విస్మరించిందని విమర్శించారు.దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు.తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని కోరారు.నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ తుంగలో తొక్కారని విమర్శించారు.మోడీ ప్రధాన మంత్రిగా ఉన్న ఈ 10 ఏండ్ల కాలంలో ఈ 10 సంవత్సరాల కాలంలో రెండు కోట్ల ఉద్యోగాలు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను "పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిలువునా అమ్మేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.అంబానీ, ఆధాని లాంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్ట బెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వివిధ రకాల వస్తువుల పై ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపుతుందని చెప్పారు. తమ ప్ర భుత్వం అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు.గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ఇస్తామని ప్రకటించిందని, అవి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు.సూర్యాపేట జిల్లాకు లక్ష ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గృహల క్ష్మి పథకం క్రింద నిర్మించే ఇండ్ల కు ప్ర భుత్వం ఇస్తామన్న మూడు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి కాదని గుర్తు చేశారు.శిక్షణా తరగతులకు పార్టీ మునగాల మండల కార్యదర్శి చందా చంద్రయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, నడిగూడెం,మోతే మండలాల కార్యదర్శులు బెల్లంకొండ సత్యనారాయణ, ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండలనాయకులు బచ్చలకూర స్వరాజ్యం, ఎస్కే సైదా, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జూలకంటి కొండారెడ్డి, విజయలక్ష్మి, ఆరె రామకృష్ణారెడ్డి, సోమపంగు జానయ్య, కె.శ్రీ నివాస్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్ర

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపు



నవతెలంగాణ-భువనగిరి

పేదల కడుపులు కాస్తా కూస్తో నింపుతున్న రేషన్ బియ్యం ఇథిన్ ఆయిల్‌కు ఉపయోగించి ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని, మోడీ ప్రభుత్వంపై పేదలు, వ్యవసాయ కూలీలు, ప్రజలు తిరుగుబాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆసంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్ల క్రితం పేదల సంక్షేమం కోసం, వారి ఉపాధి కోసం, వారి హక్కుల కోసం పనిచేస్తామని మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన మతోన్మాద బీజేపీ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు దేశంలో ప్రజల పైన అనేక రకాలైన భారాలు మోపిందన్నారు. మరోవైపు ప్రాంతీయవాదం జాతుల, మతోన్మాద సమస్యలను ముందుకు తెచ్చి ప్రజల మధ్యన, ప్రాంతాల మధ్యన చిచ్చు సృష్టిస్తుందోన్నారు. మహిళలపైన, దళితులపైన, అభ్యుదయ లౌకిక శక్తుల పైన, కవులు కళాకారుల పైన దాడులు కొనసాగిస్తూ, హత్యలు చేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులనే కాలరాస్తున్నదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రను నిరంతరం చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాల చట్టం సవరించి పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలి రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇల్లు లేవని గుర్తించిన ఈ ప్రభుత్వం కేవలం 3 లక్షలు ఇండ్లు నిర్మాణం చేసి 33 వేల ఇండ్లను పంపిణీ చేస్తే ఏ విధంగా సరిపోతాయని, ప్రజలు ఎక్కడ నివసిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 13 లక్షల పైగా మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని వారందరికీ కూడా ఇల్లు ఇవ్వాలని అన్నారు. గృహలక్ష్మి పథకంలో విధివిధానాలు మార్చి ఇంటి స్థలం ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు , రాచకొండ రాములమ్మ జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ , పల్లెర్ల అంజయ్య జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు రాపోతు పద్మ , బోయ యాదయ్య , కలుకూరి రామచంద్రం, దొడ్డి బిక్షపతి , కొండపురం యాదగిరి , మెతుకు అంజయ్య , బొమ్మకంటి లక్ష్మీనారాయణ , బొల్లెపల్లి కిషన్ , మానే సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



రాచకొండను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

- రూ.6 కోట్లతో శివాలయం పునరుద్ధరణ పనులు ప్రారంభం
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

రాచకొండను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రూ.6 కోట్ల తో శివాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాచకొండ ప్రాంతంలో శిథిలావస్థకు చేరిన దేవాలయాల అన్నిటిని పునర్నిర్మాణం చేపట్టి టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తొమ్మిదేళ్ల కిందట గుప్తా నిధుల తవ్వకాల్లో బయటపడిన భార్య శివలింగాన్ని పునర్ ప్రతిష్టాపించేందుకు ప్రాచీన శివాలయాన్ని మరమ్మత చేస్తున్నట్లు తెలిపారు.ఇంత గొప్ప కార్యంలో భాగస్వామ్యం అయినందుకు గర్వంగా ఉందన్నారు. ప్రజలందరి సహకారంతో దేవాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కడి జంగారెడ్డి,వైస్ ఎంపీపీ రాజు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె గోవర్ధన్ రెడ్డి, శివరాత్రి సాగర్, బొడ్డుపల్లి గాలయ్య, ప్రముఖ రెడ్డి, రాచప్ప సమితి సభ్యులు బద్దుల కృష్ణకుమార్, సూరపల్లి వెంకటేష్, స్రవతి శ్రీనివాసులు,తుంబాయి తండా సర్పంచ్ జేర్పుల కవిత, కడీల బాయ తండా సర్పంచ్ శ్రీను,రాచకొండ సర్పంచ్ గణేష్,ఎంపీటీసీలు, భాస్కర్ నాయక్ మోత్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండంలోని కక్కిరేణి గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు చెన్నని రవి కుటుంబానికి శుక్రవారం మన ఆపద్బాంధవుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకులను పంపించేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ రవి గ్రామ పంచాయితీ వర్కర్ గా, భార్య కూలి పనిచేస్తూ జీవనం సాగించే వారని, సెంటు భూమి కూడా లేదన్నారు. రేకుల ఇంట్లో ముగ్గురు ఆడపిల్లలతో కాలం గడుపుతున్నారన్నారు. అకస్మికంగా రవి మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయ్యింది. దీంతో విషయం తెలుసుకున్న మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ సభ్యులు సరుకులు పంపిణీ చేశారు. 950 మంది సైన్యం సహకారంతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తేడ్ల రాజ్ కుమార్, ఈదులకంటి శివకుమార్, పావని జయప్రకాష్, నడిగోటి మల్లిక, వేముల చంద్రయ్య, చెన్నని నరసింహ, బోడ జగన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ అసమర్ధతతోనే రైలు ప్రమాదాలు



- శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కేంద్ర ప్రభుత్వ అసమర్ధ పాలనవల్లే వరుస రైళ్ల ప్రమాదాలు జరుగుతున్నాయని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆయన నివాసంలో గుత్తా మాట్లాడారు. ఈ మధ్య కాలంలో వరుసగా జరుగుతున్న రైల్ ప్రమాదాలు ప్రధానమంత్రి మోదీ పాలనకు నిదర్శనం అన్నారు. మొన్న జరిగిన ఘోర రైల్ ప్రమాదం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. దాదాపు 300 మంది ప్రాణాలను కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, ఇప్పుడు బీబీ నగర్ వద్ద ఫలక్‌నుమా ఎక్స్ ప్రెస్ అగ్ని ప్రమాదం జరగడం దురదుష్టకరమని అన్నారు. ఇది ముమ్మాటికీ కేంద్రం నిర్లక్ష్యం వలనే ప్రమాదాలు జరుతున్నాయని తెలిపారు. దేశంలో రాజకీయ వ్యవస్థ, అధికార వ్యవస్థ భ్రష్టు పట్టి పోతుందని అదేవిధంగా జుడిషియల్ మీద కూడా అప నమ్మకాలు కలుగుతుందని, వీటన్నిటికీ మూల కారణం కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే అన్నారు. దేశంలో జీడీపీ వృద్ధి రేటు దారుణంగా పడిపోయిందని, అదేవిధంగా దేశం అప్పుల్లో కూరుకుపోయిందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పాలన ప్రజలను మభ్యపెట్టి అధికారం ఏ విధంగా చలాయించాలి, ప్రతిపక్షాలను ఏ విధంగా కూల్చాలని అనే ఏకైక సూత్ర కార్యక్రమాలపైనే నడుస్తుందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో సుస్థిరమైన ప్రభుత్వ ఏర్పాటు కోసం మరింత మందిని కలుపుకొని రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ లౌకిక పార్టీ అని బీజేపీ మతతత్వ పార్టీ అని ఎప్పుడు ఆ పార్టీతో కలిసి పనిచేసేది లేదని ఆయన తెలిపారు. ఆయనతో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఉన్నారు.

న్యాయమూర్తి బాలభాస్కరరావుకు వీడ్కోలు

నవతెలంగాణ -భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి వి.బాలభాస్కరరావు ప్రమోషన్ పై హైకోర్టు రిజిస్టర్‌గా వెళ్తున్న సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ బాలభాస్కరరావు మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని ఆకాంక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు మారుతీ దేవి మురళీమోహన్ నాగేశ్వరరావు కవిత బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య న్యాయవాదులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గంజాయి తరలిస్తున్న వాహనం బోల్తా పడగా అందులో తరలిస్తున్న 104 కేజీల గంజాయిని చిట్యాల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి సిఐ మహేష్, ఎస్సై రవికుమార్‌లతో కలిసి విలేకరులకు వివరాలు వెల్లడించారు. ముగ్గురు నిందితులు తనుజ్, మోహన్, మల్లికార్జున్‌లు పరారీలో ఉండగా గాయపడిన మరో నిందితుడు సాయి వరుణ్‌కు ఆసుపత్రిలో చికిత్స చేయించి అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ 20 లక్షల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు వివరించారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం మిర్యాలగూడ తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధార్ కేంద్రం ద్వారా వివిధ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఆర్ఐ సత్యనారాయణ, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, నాగభూషణం, ఆధార్ కేంద్రం నిర్వాహకులు రాజా తదితరులు పాల్గొన్నారు.



10న అంగన్‌వాడీ డిమాండ్స్ డే

- నల్ల చీరలతో కలెక్టరేట్ ముందు నిరసన
- సీడీపీఓకు వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 10న అంగన్‌వాడీ ఉద్యోగుల కోర్కెల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ముందు నల్ల చీరలతో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ సీడీపీఓ ఆఫీస్‌లో నిరసన కార్యక్రమానికి సహకరించాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని, ఎలాంటి కండిషన్లు లేకుండా మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ టీచర్‌గా నియమించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు శాంతదేవి, పద్మావతి, హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

'కులవివక్ష పాటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి'

నవతెలంగాణ-నిడమనూరు

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు సెలూన్ షాపులో క్షవరం చెయ్యము చెట్టు క్రింద చేస్తామంటూ కులవివక్ష పాటించిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కేవీపీఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెముడాల పరుశురాములు, కొడిరెక్క రాధిక శుక్రవారం వేరు వేరుగా ఒక ప్రకటన పేర్కొన్నారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మరి కొంతమంది పెద్దలు గత నెల 8వ తేదీన దశాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలి కాని దళితులు మీరు వడ్డీస్తారా అంటూ అవమానపరిచారని, ఈనెల 5న సెలూన్ షాప్ కి వెళ్తే ఎస్సీ మాదిగలకు క్షవరం చెయ్యము గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు మీకు గౌరవం ఇవ్వొద్దని చెప్పినారు అందువల్ల మీకు బయట చెట్టు కింద క్షవరం చేస్తామంటూ వివక్ష పాటించారని తెలిపారు. అవమానం భరించలేక దళితులు స్థానిక తహశీల్దార్ ఎస్ ఐలకు పిర్యాదు చేసినా 24 గంటలైనా ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో తహశీల్దార్ ఆఫీసు వద్ద దళితులు ధర్నా నిర్వహించారని తెలిపారు. తక్షణమే ఈ అమానుష చర్యలకు కారకులైన ప్రతీ ఒక్కరి పై ఎస్సి ఎస్టీ అత్యాచార నిరోధ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివక్షను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు.



నాగరాజుగౌడ్‌కు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఐతగొని నాగరాజుగౌడ్ ఇటీవల చర్లపల్లి వద్ద బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ స్టార్ క్యాంపెనర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జరుగుతున్న ట్రీట్ మెంట్ గురించి డాక్టర్లతో మాట్లాడి, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే తన అనుచరులైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యగౌడ్, ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి ద్వారా శుక్రవారం ఆర్థిక సాయం కింద రూ.ఒక లక్షా 50 వేలు కుటుంబసభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన సహాయానికి ఆ ఊరి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ మెంబర్ చిక్కుళ్ల శివ, ఏళ్లెందుల కిట్టు, సీనియర్ నాయకులు చిక్కుళ్ళ కోటయ్య, మేడి శ్రీనువాసులు, సూర ఆంజనేయులు, పల్లె నరేందర్‌రెడ్డి, వడేపల్లి రాములు, సూర రాములు, కొండూరు పెద్ద శంకరయ్య, మేడి బిక్షం, యేళ్లందుల నవీన్, గద్దపాటి వెంకన్న, రాజశేఖర్, కొర్వి రమేష్, మేడి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిట్యాల

చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం నేరడ గ్రామంలో శుక్రవారం చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. చేనేత కార్మికులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ద్వారక్, సంగారెడ్డి, విజయలక్ష్మి, గీతా రాణి, మీనాక్షి తో పాటు పద్మశాలి సంఘం నేతలు గంజి కృష్ణయ్య కందగట్ల గణేష్ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంపీటీసీ, సర్పంచులు హాజరు అంతంత మాత్రంగా ఉండడంతో సమావేశం సాదాసీదాగా జరిగింది. మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ జరపాలని పలువురు ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, వైస్ ఎంపీపీ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో 2023-24 విద్య సంవత్సరానికిగాను బీఏ, బీకాం, బీఎస్సీ విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రవీంద్రచారి తెలిపారు. దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకొని కళాశాలలో దరఖాస్తులు సమర్పించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీఎస్ పీఈ సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణశ్యామ్ శుక్రవారం అభినందించారు. ఇటీవల విడుదల చేసిన టీఎస్ పీఈ సెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని ఎన్జి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. శ్రీరాములు 17, లోకేష్ 22, యూసుఫ్ 54 , అశోక్ 62, శివ శంకర్ 122, పవన్ 415, ప్రశాంత్ 568 రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫీజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ , లైబ్రరీయన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- జీపీ వర్కర్స్ జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామపంచాయతీలకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 51ని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని జీపీ వర్కర్స్ జేఏసీ జిల్లా చైర్మెన్ చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండవ రోజు శుక్రవారం ఎండీఓ ఆఫీస్ ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. కనీస వేతనం పిఆర్సి ప్రకారంగా రూ.19 వేల ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీపీ కార్మికుల తదితర న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి చింతపల్లి బయన్న, నల్లగొండ జిల్లా జేఏసీ కలివేరు కొండా వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.నరసింహ, మంద ఎల్లయ్య, చిక్కుల రమేష్, నరసింహ, సునీత, ఎండి. షకీల్, శివ, శంకరప్ప, బుచ్చి రాములు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నల్లగొండకలెక్టరేట్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడగు నాగార్జున అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం రెండో రోజు సమ్మె కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో అత్యధికులు దళితులు, అణగారిన వర్గాల వారే పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి వారి పైన ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తుంటే ప్రభుత్వాలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆరోపించారు. దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అన్ని రకాల పనులు నిర్వహించరని, కాని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 8500 రూపాయల వేతనం తీసుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులు అనేక రకాలైన పనులు చేయమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని చెప్పారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్‌కుమార్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీమల్ల రాములు, పోలే సత్యనారాయణ, చింతకింది భద్రయ్య, వడ్డెగాని యాదయ్య, ఈరిగి ఎల్లేష్, బక్కతోళ్ళ రేణుక, పోలే నాగమణి, దున్న అనిల్ కుమార్, పొట్టపంగి సైదులు, వాణి, కళావతి, నరేష్, శ్రీకాంత్, శ్రీశైలం, నాగయ్య, లింగమ్మ, జయరాములు,



సమీనా, మారేష్, సుధాకర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు చంద్రమౌళి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక



సంఘం మండల నాంపల్లి నరేష్, రవి, గాదపాక మరియమ్మ, వెంకటేష్, రవితేజ, గణేష్, ఉశయ్య లక్ష్మయ్య, రామస్వామి, ఎల్లయ్య,ఈరమ్మ పార్వతమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,



మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి



బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు, గట్టుప్పల్ మండలాల కేంద్రంలోని చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, బొమ్మర బోయిన పుష్పలత, బరిగెల దాసు, కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, బిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలి

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్

తిరుమలగిరిసాగర్ : గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం నెలకు 21 వేలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మె రెండవ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు ఏ.వెంకటేశ్వర్లు, తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి మూడవత్ హరినాయక్, ఎస్‌కే.అలీ, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- నెలరోజుల్లోగా జీఓ 58, 59 దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి
- సమస్యల పరిష్కారానికి ధరణిలో నూతన మాడ్యుల్స్
- రెవెన్యూశాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లతో హైదరాబాద్ నుండి వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58, 59, 76, 118 కింద భూ క్రమబద్దీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడిన దానికి సమాధానంగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవో 58 కింద వచ్చిన 4,581 దరఖాస్తులు, జీవో 59 కింద వచ్చిన 6039 దరఖాస్తులు, మొత్తం కలిపి 10,620 దరఖాస్తులను తహశీల్దార్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నందున త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ముఖ్యకార్యదర్శి కలెక్టర్‌ను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు, కలెక్టరేట్ ఏవో మోతీ లాల్, సూపరింటెండెంట్ చంద్రవదన, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సమయపాలన పాటించకుండా నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ఎంఈఓ బాలాజీ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల వ్యాపిస్తున్నాయన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండి ఆటలకు పాటలకు దూరం చేస్తూ ర్యాంకుల పేరుతో చదువులను తమ జీవితాలపై రుద్దుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులను కోరారు. లేనిపక్షంలో కార్పొరేట్ విద్యా సంస్థల ముందు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు సైదులు, శ్రీకాంత్, దత్తు పాల్గొన్నారు.

'అర్హత కలిగిన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి'



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన గిరిజన, గిరిజనేతర పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూడవ రవి నాయక్, కొర్ర శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టంపై గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారుల పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వలన ప్రాథమిక దశలోనే వందలాదిమంది రైతుల దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలుస్తుందన్నారు. తాత, ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్నా రైతులు, అర్హత కలిగిన రైతులు గ్రామ ఎఫ్ఆర్సి కమిటీపై పూర్తి అవగాహన లేక గ్రామస్థాయిలో వారు మోసపోయారని ఆరోపించారు. ప్రతి రైతుకు సర్వే చేసి హక్కు పత్రాలు వచ్చే విధంగా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత దశాబ్ద కాలంగా పోడు రైతుల సమస్య కోసం పోరాటం చేసిన గిరిజన రైతులకు గిరిజన సంఘం నాయకులకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్, ధనావత్ బాబు నాయక్, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సపవట్ పాపా నాయక్, లావూరి దేశ రామ్ నాయక్, ఎర్రనాయక్, శ్రీను నాయక్, కుర్ర శివనాయక్, నాగేశ్వరరావునాయక్, జగన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



స్వతంత్రం వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారని, కాని కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాలకు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి ఒక కేసీఆర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం పోడు భూముల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. పోడు భూమి పట్టాలను మండల వ్యాప్తంగా 125 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, డిసిఎంసి చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ నాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ చినరామయ్య, సర్పంచుల ఫారం మండలం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు బాబ్జాన్, మండల సర్పంచ్లు తుమ్మల కొండలు, బీమా, నాగేంద్ర రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం మన ఊరు-ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల సర్వతో ముఖాభివృద్దికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టీవీ యాన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రేపాని ఇద్దయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, మాజీ మార్కెట్ డైరెక్టర్ బొడ్డు గోపాల్‌గౌడ్, కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, అనుపటి లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, లోచన్ సింగ్, జర్పుల సర్యానాయక్, పరమేష్, శిమర్ల మధు, కోట్యానాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వారంలో పనులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో వైకుంఠ ధామంలలో విద్యుత్ సౌకర్యం, నీటి కనెక్షన్, ఇతర అసంపూర్తి పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో టీఎస్ ఎస్పీడీఎల్ ఏడిఈలు, డీఈలు, ఏఈలు, అర్డబ్ల్యుఎస్, ఏఈలతో అదనపు కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో నిర్మించిన వైకుంఠ ధామాలలో నీటి సరఫరా ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం లేని చోట్ల వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీడీఎల్ ఎస్ఈ చంద్ర మోహన్, డీపీఓ విష్ణు వర్ధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ముజీ బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహభావంతో మెలగాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జీ. దీప్తి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



హింసను విడనాడి ఇతరుల పట్ల స్నేహభావంతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ బి.దీప్తి పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని వినూత్న జూనియర్ కాలేజీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోవడం సరికాదని, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సదస్సులో సీఐ ఆదిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

10న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 10న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎలుగూరి గోవింద్, మడ్డి అంజిబాబు విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.గీత కార్మికులు హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని, ఎన్ని ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల రాతలు మారడం లేదన్నారు.ఈ ప్రభుత్వాలు మాటలతో రోజులు వెళ్లబుచ్చుకుంటున్నాయన్నారు. చేతి వృత్తులలో అన్నిటికంటే ప్రమాదకరమైన వృత్తి గీతవృత్తి అని అటువంటి వారిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ా10న జరిగే ధర్నాకు వేలాది మంది గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీపీని పరామర్శించిన పాత్రికేయులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో కాలుకు ఇటీవల శస్త్రచికిత్స చేపించుకొని చికిత్స పొందుతున్నారు.కాగా మండల పాత్రికేయులు శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి ఎంపీపీని పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో పాత్రికేయులు కొలిపాక వంశీకృష్ణ, చెరుకుపల్లి నాగేశ్వరరావు, పాలకూరి రవికుమార్ ఉన్నారు.



మున్సిపల్ వైస్‌చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణంలోని మున్సిపాలిటీలో కొంతకాలంగా జరుగుతున్న అంతర్గత పోరు నేడు బహిర్గతమైంది.మున్సిపల్ కమిషనర్‌ను,పాలకవర్గాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలతో అధికార పార్టీకి చెందిన మున్సిపల్ వైస్‌చైర్మెన్‌పై జక్కులనాగేశ్వరరావుపై 12 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి అవిశ్వాస తీర్మానం కోరుతూ జాయింట్ కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, మూడో వార్డుకౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆరో వార్డు కౌన్సిలర్ ములకలపల్లి రాంగోపి, ఏడో వార్డు కౌన్సిలర్ వేముల వరలక్ష్మీ, 8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య, 9వ వార్డు కౌన్సిలర్ ధనమ్మ, 10వ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారి, 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్,22వ వార్డు కౌన్సిలర్ సతీష్ ఫిర్యాదు చేశారు.గత రెండు నెలల కిందే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని అనుకున్నప్పటికీ ఎమ్మెల్యే సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగినట్టు తెలిసింది నేడు అధికార పార్టీలో అంతర్గత పోరు బట్టబయలైంది.



నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం మండలంలోని కుంచమర్తి గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు .అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్,డీఏఓ రామారావునాయక్, ఎంపీఓ ఉపేందర్,పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు, వార్డుసభ్యులు మన్నె మౌనిక, లింగరాజు, పానగంటి సుహాసిని, జాని, తవిటి భాగ్యమ్మ,మేడి వీరస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు పాల్గొన్నారు.



నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తాం

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు,తహసీల్దార్లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58,59,76,118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు.ఈ సందర్భంగా సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావు మాట్లాడారు.నూతనంగా సూర్యాపేట జిల్లాలో జీవో 59 కింద 296 దరఖాస్తులు, జీఓ 58 కింద 454దరఖాస్తులు వచ్చాయన్నారు.వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్‌రావు, డివిజనల్ రెవెన్యూ అధికారులు రాజేంద్రకుమార్, కిశోర్‌కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నాగారం : తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను బీఆర్ఎస్ వర్ధమానుకోట నాయకులు గజ మాలతో ఘనంగా సన్మానించారు. గురువారం తిరు మలగిరి పట్టణ కేంద్రంలో గాదరి కిషోర్ కుమార్ నివాసంలో గ్రామానికి చెందిన చిత్తలూరి యాదగిరిని రైతు గ్రామ కో ఆర్డినేటర్ గా ప్రకటించిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య,వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, బోయిని లింగమల్లు, ఈదుల కిరణ్, ఈరెటి అంజి, ఎల్లయ్య బొమ్మగాని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



సోంపంగు సైదమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నర్సింహులగూడెం గ్రామశాఖ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేసిన సోమపంగు గురవయ్య సతీమణి సోమపంగు సైదమ్మ మృతి చాలా బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం నర్సింహులగూడెం గ్రామంలో ఆమె భౌతికదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి జోహార్లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయస్సులోనే ఆమె బ్రెయిన్ ట్యూమర్‌కు గురై చికిత్స పొందుతూ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.గ్రామంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న సోమపంగు గురవయ్యకు సైదమ్మ చేదోడు వాదోడుగా ఉండేదన్నారు.గురవయ్య ప్రజల సమస్యల పరిష్కా రం కోసం పోరాడుతుంటే సైదమ్మ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేదన్నారు.గ్రామంలో జరిగిన అనేక పోరాటాల్లో సైదమ్మ పార్టీకి సహాయ సహకారాలు అందించేదన్నారు.ఆమె మృతి పట్ల జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, మండల కార్యదర్శి చంద్రయ్య, అనంతగిరి మండలకార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, గ్రామ కార్యదర్శి మారంవెంకటరెడ్డి,మారం ఉ దయమ్మ,నందిపాటి శ్రీరాములు,నాయకులు రాచకొండభగత్‌సింగ్,మంగతాయమ్మ,పోకల వెంకన్న, శరబంధ, రమేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శిగ పిచ్చమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి



శిగ పిచ్చమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో శిగ వెంకన్న తల్లి శిగపిచ్చమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది.ఆమె మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండలనాయకులు నిమ్మనగోని అబ్బులు, కొప్పోజు సరోజ, సంపతి వెంకన్న,వజ్జె వినయ్ యాదవ్,పగిడిమర్రి శేఖర్,ఎల్లాంల అవిలయ్య, జమడగుంట్ల కృష్ణయ్య, కొమ్ము విజయ్, శిగరవి,మేడబోయినయాదయ్య, వజ్జె సైదయ్య, మేడబోయిన సైదులు,దేవరకొండబాలయ్య, శిగశీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం కలెక్టరేట్‌ఎదుట మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య,ప్రధాన కార్యదర్శి యలక సోమయ్యగౌడ్ మాట్లాడారు.భవన, ఇతర నిర్మాణ కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.వెల్ఫేర్ బోర్డులో 1800 కోట్ల రూపాయలు కార్మికుల కోసం ఖర్చు చేయాలని కోరారు.వెల్ఫేర్ బోర్డులో నమోదైన భవన నిర్మాణ కార్మికులకు 60 ఏండ్లు నిండిన ప్రతి కార్మికునికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.డబుల్ బెడ్రూం ఇండ్లు, స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వ హామీ మేరకు మోటార్ సైకిళ్ల మంజూరు,అన్ని ప్రజా సంఘాలతో అడ్వైజరీ కమిటీ, బోగస్ వెల్ఫేర్ బోర్డు కార్డుల తొలగింపు,పెండింగ్ క్లయిమ్‌లకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు జరిగిన భవన నిర్మాణ కార్మికుల ధర్నా తొలిమెట్టేనన్నారు.రానున్న రోజులలో ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే మరో ఉద్యమానికి రూపకల్పన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీనాయక్, సుజాత, సోమపంగురేణుక, జడ్డు బాలసౌరిరెడ్డి,ఒగ్గు సైదులు, వల్లెపు శ్రీనివాస్, జంజనం కోటేశ్వరరావు, ఉపతల వెంకన్న,షేక్ సత్తార్, షేక్ నాగుల్‌మీరా, మాగిలింగయ్య,శేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంతో తేల్చుకుంటాం

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎస్సీ వర్గీకరణపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్, ఎమ్మెఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరిరాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంపై తాడోపేడో తేల్చుకునేందుకు జరిగే ఉద్యమాలకి మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలం అంటూనే పార్లమెంట్‌లో తమకు అనుకూలమైన చట్టాలను చేసుకుంటూ ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా జాప్యం చేస్తుందని ఆరోపించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లకుండా వర్గీకరణ విషయంలో మౌనం పాటించడం బాధాకరమన్నారు.పీడితవర్గాల ఆత్మగౌరవానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 29 ఏండ్లుగా ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు మాదిగ, ఉద్యోగ సమైక్య జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు,మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు,యలమర్తి రాముమాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం బంగారుబాబు, కుడుములలక్ష్మీనారాయణ, వంగాల పిచ్చయ్య,ఎస్.కె బాజన్, ఎస్‌కె రఫీ,చేకూరి రమేశ్,చిన్నపంగు. వెంకటేశ్వర్లు, మాదాసుబాబు, తమలపాకుల సైదులు, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు ఏపూరి సత్యరాజు, యడ్లలక్ష్మీనారాయణ, కలకొండరాంకుమార్,వల్లపట్ల వంశీ, పిడమర్తి మధు, పులిరాజారావు, వల్లపుదాసు వంశీ తదితరులు పాల్గొన్నారు.

స్వయంఉపాధి కల్పనే ప్రభుత్వలక్ష్యం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



స్వయం ఉపాధికల్పనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశు సంపద అభివృద్ధితో పాటు గొర్రెల పెంపకదారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు.మండలపరిధిలోని గుడిబండ గ్రామానికి 6 యూనిట్లు మంజూరు కావడంతో గొర్రెలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీలు చింతా కవితరాధారెడ్డి, యాతాకులజ్యోతి మధుబాబు,సొసైటీ చైర్మెన్ ఆవుల రామారావు, వెటర్నరీ జిల్లా ఆఫీసర్ శ్రీనివాసరావు, డాక్టర్లు నాగేంద్రబాబు, అఖిల, రవికుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

జీజేఆర్ కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని అనంతారం గ్రామంలో జీజేఆర్ కప్ క్రీడలను మంత్రి జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి జెడ్పీటీసీ అనిత అంజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రేవతి పరంధాములు, షేక్ మస్తాన్, నాయకులు పోదిల నాగార్జున, దంతాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని తంగేళ్ళగూడెం, గాజులమల్కాపురం, చిన్నగారకుంట గ్రామాల్లో జీజేఆర్ కప్ క్రీడలను పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, సర్పంచ్ బండి ధనమ్మరామకృష్ణారెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, సర్పంచ్ శాలిబాయ్, ఉప సర్పంచులు దేశగాని శ్రీనివాస్‌గౌడ్, బిజిగ గోపి, గుర్రం అమృతారెడ్డి, వెన్నుగోపిరెడ్డి, వట్టికూటి నాగయ్య, జాలసైదులు, కీర్తి వెంకటరావు పాల్గొన్నారు.



అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసాలు సాగు చేసుకోవాలి

- జిల్లా పశు వైద్యాధికారి శీనివాసరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసలు సాగు చేసుకోవాలని జిల్లా పశువైద్య , పశు సంవర్ధక శాఖ అధికారి డా శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.ప్రతి రైతు తన భూమిలో కొంతభాగం పశుగ్రాసానికి కేటాయించాలని కోరారు.పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉండాలంటే పశుగ్రాసాలు సమృద్ధిగా ఉండాలన్నారు.అధిక పాలోత్పత్తికి విరివిగా పశుగ్రాసలు సాగు చేయాలని సూచించారు.బహు వార్షిక పశుగ్రాసాల సాగుకు సూపర్ నేపియర్ సాగు చేసుకోవాలని సూచించారు.మండల వైద్యాధికారి నాగేంద్రబాబు మాట్లాడుతూ అధిక పాలఉత్పత్తికి పచ్చి మేత అత్యంత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర,పశువైద్య సిబ్బంది సాయికృష్ణ, పాడిరైతులు శ్రీను,రాంబాబు, సిద్దయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫీల్డ్ ఆఫీసర్‌కు సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరెడ్డిగూడెంలోని ఎస్‌బీఐలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వేణుగోపాల్ ప్రమోషన్ పై తుంగతుర్తి ఎస్బీఐ మేనేజర్‌గా వెళ్తుండడంతో శుక్రవారం బ్యాంకులో.మేనేజర్ రామకృష్ణ సన్మానించారు.అనంతరం ఆయనకు తోటి ఉద్యోగులు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఓ అక్షయవర్మ, సిబ్బంది వెంకన్న,పృథ్వీ,రమేశ్, నవీన్,చారి, మల్లికార్జున్,సోమేష్ ,వెంకటేశ్ పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను ఆసగా మరింగంటి రాఘవ చార్యులు అడ్రస్: శ్రీమన్నారాయణ కాలనీ, కోదాడ పిన్‌కోడ్-508206.
నా యొక్క కుమారుని పేరు ను **మరింగంటి సాత్విక్ ని మరింగంటి కౌస్తుభ** గా మా అందరి కుటుంభ సభ్యుల సమక్షంలో మార్పడం జరుగుతుంది.



డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్‌ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులు నేరుగా వరి విత్తనాలు వేసుకుంటే ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడి కూడా ఎక్కువగా వస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి చివ్వెంల మండలం కమ్యూనిటీ ఆఫీసర్ సుంకరబోయిన లింగరాజు అన్నారు.సూర్యాపేట మండల పరిధిలోని వెదిరేవారిగూడెం గ్రామంలోనీ కోతి గోపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం నేరుగా వరి దుక్కిలో 10 ఎకరాల లో వరి విత్తనాలు విత్తారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పద్ధతి ద్వారా పెట్టుబడిని తగ్గించి ఆదాయాన్ని పెంచే విధంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సూర్యాపేట ఏరియా మేనేజర్ వీరస్వామి రైతులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఫర్టికం సీడ్ డ్రిల్ అనే యంత్రంతో నేరుగా వరి విత్తనాలు విత్తే పద్దతిని రైతులకు నేర్పిస్తున్నట్టు పేర్కొన్నారు.మెట్ట వరిసాగు కోసం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ తరపున ఫర్టికం సీడ్‌డ్రిల్ యంత్రాలను పంజాబ్ నుంచి తెప్పించి ప్రతి మండలానికి ఒక యంత్రం చొప్పున రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు దీనివల్ల రూ.10వేల ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. ఈ యంత్రంతో ఎకరాకు సన్న రకం వడ్లు 8 లేదా 10 కిలోలు దొడ్డు రకం అయితే 10 లేదా 12 కిలోలు సరిపోతుందన్నారు.కేవలం 45 నిమిషాల్లో ఒక ఎకరం వేసుకోవచ్చన్నారు.సాధారణ పద్ధతిలో ఒక ఎకరం పండించే నీటితో దాదాపు ఈ పద్ధతితో 5 ఎకరాల్లో వరి పండించుకోవచ్చన్నారు.మిథైన్ వాయువును తగ్గించుకోవచ్చని వివరించారు.రైతులు ఈ పద్ధతి ద్వారా వరిసాగు చేయడానికి ఆసక్తి చూపాలని కోరారు.

చింతలపాలెం ఎస్సైగా హరీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



చింతలపాలెం ఎస్సైగా హరీశ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ నల్గొండ ఎస్సైగా ఉండి బదిలీపై చింతలపాలెం ఎస్సైగా వచ్చానని, ఎస్సై కృష్ణారెడ్డి బదిలీపై నల్గొండ వీఆర్ స్థానానికి బదిలీపై వెళ్లారన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



రెండోరోజూ జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-చివ్వెంల

తమన్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారంతోరెండోరోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రత పాటించడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు.ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల మెడపై కత్తిపెట్టారన్నారు.కార్మికుల ప్రాణాలు తీస్తున్న జీవో 51ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీవో 60ప్రకారం జీతాలు పెంచాలని, కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని, ప్రతి కార్మికునికి ప్రమాదబీమా, పర్మినెంట్‌చేయాలని, కోరారు. సమ్మెలో కార్మికులందరూ ఐక్యత ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు వేల్పుల వెంకన్న, గ్రామపంచాయతీ కార్మికుల సంఘంనాయకులు భిక్షం, సాగర్, శ్రీను, వెంకన్న, పూలమ్మ,రాంబాబు, కృష్ణ, మంగ్యా, తిర్పతమ్మ, ఉప్పలయ్య వీరమ్మ వెంకన్న, ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీవీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

బీవీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల బ్యాగుల పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య,వ్యవసాయ, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా మన ఊరు మనబడి పథకంతో వేల కోట్ల రూపాయల నిధులను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిందన్నారు. ఈ పథకం తో పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర పుల్లారెడ్డి మాట్లాడుతూ బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, బుర్ర వెంకటరెడ్డి, ఫౌండేషన్ కోశాధికారి బుర్ర ప్రమోద్‌రెడ్డి, పీఏసీఎస్ గొండ్రెల్లా మాజీ చైర్మెన్ బుర్ర నర్సిరెడ్డి,మాజీ సర్పంచులు పి.సత్యబాబు,గ్రంథాలయ చైర్మెన్ రహీం, బుర్ర రాఘవరెడ్డి, బుర్ర గోవిందరెడ్డి, బుర్ర బస్విరెడ్డి రిటైర్డ్ హెచ్‌ఎం ముతౌట్ రామారావు ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ రెహమాన్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతన బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంట చేస్తున్న కార్మికులను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులకు రెండువేల రూపాయలను పెంచుతున్నట్లు ప్రకటించారని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.పెరిగిన ధరలకనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కలిగించాలని డిమాండ్ చేశారు.నెలకు రూ.10 వేల వేతనం అందించాలని కోరారు.

చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో లబ్దిదారులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య పంపిణీచేశారు. వేముల రాజిరెడ్డికి రూ.24వేలు, ఉపేందర్ రెడ్డికి 60వేలు, గుండెల బాలచందర్ 57,500 ,ఇమిడి వికారుద్దీన్ అప్సర్ 42,500 ,గొట్టం అంజిరెడ్డికి 60వేలు, రజిత కి 22వేలు, సంపతి రోహిణి కి 15వేల చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోడేటి నరేందర్ ,జంగా పరశురాములు ,పు ప్పల మహేష్ ,పీఎసీఎస్ డైరెక్టర్ మల్లేష్ పార్టీ నాయకులు నీల మురళి ,మామిడాల నరసింహులు, రాజబోయిన కొండల్ ,బాసెట్టి రాజు, బొడ్డు నరసింహారావు, కర్ణాకర్ ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ఈ నెల 10వ తేది నుండి జరుగుతున్న మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరవధిక సమ్మె కు సీపీఐ సంపూర్ణ మద్దత్తు తెలుపుతుందని ఆ పార్టీజిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. శుక్రవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది కాలం నుండి పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు 26వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నాయకులు సామల శోభన్ బాబు, గానబోయిన వెంకటేష్, సామల భాస్కర్, వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.



10న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయరాములు

నవతెలంగాణ - భువనగిరి

కల్లు గీత కార్మికుల తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఈ నెల10 కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు కోరారు. వుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికీమోటార్ బైకులు, రాష్ట్ర టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి,ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్ చేశారు. బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్నా లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్మికులకు వర్తింపజేయాలని, గీత కార్మికులందరికీ సాధరణ మరణాలకు కూడా ఐదు లక్షల రూపాయలు వచ్చే విధంగా గీతన్న బీమా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల బిక్షపతి కొక్కొండ లింగయ్య జిల్లా కమిటీ సభ్యులు భువనగిరి మండల అధ్యక్షులు కార్యదర్శులు పాండాల మైసయ్య, మట్ట బాలరాజు, కొండ అశోక్, నాయకులు రంగా కొండల్,ప్రభాకర్ పాల్గొన్నారు.



చలో ఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగా ప్రకాష్ ,వనం ఉపేందర్ కోరారు. చలో ఢిల్లీ కారక్రమానికి శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో వికలాంగులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళా వికలాంగులపై జరుగున్న లైంగికదాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బోల్లేపల్లి స్వామి , జిల్లా మహిళ కన్వీనర్ కొత్త లలిత, జిల్లా నాయకులు జోకు స్వామి, మీసాల మహేష్, నరేష్, రాఘవులు, నర్సోజి, జి రామ్ రెడ్డి, జై కొమరయ్య డి పారిజాత, పి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ప్రజల్లో విశ్వాసం ఉంది

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ప్రజలకు కాంగ్రెస్ పట్ల పూర్తి విశ్వాసం ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు.మండలంలోని కడపగండి తండాకు చెందిన కరెంటోతూ జగ్రాం నాయక్ 3వ వర్ధంతి నిర్వహించారు. జగ్రాం నాయక్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల బాగుకోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.తాండలలో పార్టీ అభిరుద్ధికై కృషి చేసిన జగ్రామ్ నాయక్ సేవలు, ఆశయాలను మరువలేనివని కొనియాడారు. కాంగ్రెస్ దళిత,గిరిజన,వెనుకబడిన పేద వర్గాల గుండెలో స్థిరమైన స్థానం సంపాదించుకుందన్నారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి ప్రజలు గిరిజనులు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రశేనారెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ , జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య అక్బర్ అలీ, మాజీ ఎంపీపీ వంకుడోతూ బుజ్జి నాను నాయక్, ఐతరాజు చంద్రయ్య , జింకల మారయ్య, బిట్టు సత్యం, చాపల నర్సింహా, రాచకొండ రమేష్,గుడూరు వెంకట్ రెడ్డి, విరమళ్ళ స్వామి, ఎర్ర వెంకటేష్ , చిలివేరు నర్సింహా, జిల్లామార్కొండేయ, జింకల శ్రీను, ఉదావత్ పాండు నాయక్, కొర్ర శంకర్ నాయక్, గోవర్ధన్ నాయక్ సేవ నాయక్, రవి నాయక్ , రమేష్ నాయక్, సుర్వి ముత్యాలు, చిలుకరాజు లక్ష్మయ్య, మానుపటి సతీష్, బొల్లెం సత్యనారాయణ, జక్కార్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామం మధ్యలో నుండి వెళ్లే చిన్నేరు వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ శుక్రవారం బొల్లేపల్లి సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి మంత్రి హరీష్ రావును కలిసి లెటర్‌ను అందజేశారు. ఇటీవల భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని బ్రిడ్జి నిర్మించాలని ఆయన కోరడంతో వెంటనే స్పందించి ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావుకు లెటర్ రాయగా దాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు త్వరలో మంజురు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ మండల ఉపాధ్యక్షులు బొల్లేపల్లి అశోక్, సరికొండ లవ కుశ, గడ్డం రమేష్, కుమార్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను ప్రారంభించిన కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామ స్టేజీ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రొప్రైటర్ జువ్వి నర్సింహా కృష్ణారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, నాయకులు ఊదరి నర్సింహా, రాచకొండ భార్గవ్, ఏపూరి సతీశ్, వాంకుడోతు బుజ్జి, బత్తుల శ్రీహరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఊదరి శ్రీనివాస్, మహేశ్, శ్యామ్, తగరం నాగరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం సభ్యులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె రమేష్, నరేందర్, మల్లేష్, స్వామి, నాగరాజు సభ్యులు పాల్గొన్నారు.

మూడునెల్లుగా అందని వేతనాలు

- ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

తెలంగాణ- ఆలేరుటౌన్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు రాకపోవడంతో పిల్లలకు పాఠశాల ఫీజులు కట్టేందుకు, నోటు పుస్తకాలు, దుస్తులు కొనేందుకు అప్పులుచేయాల్సిన పరిస్థితి నెలకొంది. జీతాలు సకాలంలో ఇవ్వకపోవడంతో ఇల్లుగడవని పరిస్థితి నెలకొందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడే సందర్భంగా పెరిగిన జీతాలకు మోక్షం లేదు. జూన్ నుండి పెరిగిన, ఆరు నెల పీఆర్సీకి సంబంధించి ఐదు నెలలు ఇచ్చారు . ఒక నెల పెండింగ్ పెట్టారు. పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులు, సిబ్బంది కలిసి మొత్తం 72 మంది పనిచేస్తున్నారు. శానిటైజర్ 42 మంది , హరితహారం, కార్యాలయ సిబ్బంది 30 మంది పురుస్థాయిలో కార్మికులు ఉన్నారు. కార్మికులకు సబ్బులు , నూనెలు, చెప్పులు, బట్టలు, మాస్కులు, శానిటైజర్లు, హ్యాండ్ బ్లౌజ్ లు అందడం లేదు. రోనా సమయంలోనేఅన్ని రకాల వస్తువులు, రెండు రెండేండ్లపాటు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.వానకాలం సమీపిస్తుండడంతో వర్షం నుండి తట్టుకునేందుకు రైన్ కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.



నిధుల కొరత కారణంగానే వేతనాల పంపిణీ ఆలస్యం
పుర పాలక కమిషనర్ చక్రపాణి

రెండు నెలల నుండి నిధుల కొరత కారణంగా పురపాలక పారిశుధ్య కార్మికుల వేతనాల పంపిణీ జరగలేదు. దీనికి తోడు దశాబ్ది ఉత్సవాల కారణంగా పురపాలక సంఘ కార్యక్రమాలకు అదనపు బారం పడింది. పట్టణ ప్రగతి నిధుల నుండి గత 20 రోజుల క్రితమే చెక్కు జారీ చేశాం. ఫైనాన్స్ సమస్యల కారణంగా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుంది. పైనుండి నిధులు విడుదల కావాల్సి ఉంది. వారం పది రోజులలో పరిశుద్ధ కార్మికులకు సిబ్బందికి వేతనాల అందేలా చర్యలు తీసుకుంటాం.పురపాలక సంఘానికి వస్తున్న ఆదాయంలో ఈఎస్ఐ,పీఎఫ్ ఇతర టాక్సు విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తుంది. సబ్బులు, బట్టలు, శానిటైజర్స్, రైన్ కోట్లు, బ్లౌజెస్ త్వరలోనే అందేలా చూస్తాం.

గ్రామాలభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ -మోటకొండూర్



గ్రామాలభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కదిరేని గూడెంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షల మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల పాండు, జెడ్పీటీసీ పల్ల వెంకట్ రెడ్డి, పాలసంఘం చైర్మెన్ లింగాల స్వీకర్ రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ మండల వీరస్వామి ఉప సర్పంచ్ పాశం నరసింహ, వార్డు సభ్యులు పన్నాల పుష్పమ్మ, కోమటిరెడ్డి బుచ్చమ్మ, వేముల విట్టల్, రాంపల్లి సాయమ్మ, రాంపల్లి కృష్ణ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కోరారు. .శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరుకు రావాల్సిన వంద పడకల ప్రభుత్వాస్పత్రిని యాదగిరిగుట్టకు తీసుకెళ్లడం సరికాదన్నారు .ఆలేరు గేటు దగ్గర అండర్పాస్ నిర్మాణం పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు .వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని అండర్ పాసు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు దీప ,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ ,డైరెక్టర్ అచ్చిని బిక్షపతి ,నాయకులు గణేష్, రంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని

10న 10కే వాక్, కలెక్టరేట్ వద్ద ధర్నా

- అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

నవతెలంగాణ - భువనగిరి



అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10 నిర్వహించే 10కే వాక్, కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా మహిళా,శిశు సంక్షేమ ఇన్‌చార్జి అధికారి డీడబ్ల్యుఓ అన్నపూర్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన అంగన్ వాడీల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించటంలేదని, ప్రతి సంవత్సరం నిధులలో కోత విధిస్తుందని విమర్శించారు. అంగన్ వాడీ ఉద్యోగులకు పని బారం విపరీతంగా పెరిగిందన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని ప్రధాన డిమాండ్స్‌తో దేశవ్యాప్తంగా 10న అంగన్ వాడీల డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామని ధర్నా లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, అంగన్ వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న ఆలేరు పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్,,నాయకులు కల్పన,మాధవి,పద్మ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న జరిగే 10 కే వాక్ ,కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాను జరుగు జయప్రదం చేయాలని అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీలకు కనీస వేతనమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, ఆలేరు పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్, నాయకులు కల్పన,మాధవి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు రూ.21వేల వేతనమివ్వాలి


ఆలేరురూరల్


చౌటుప్పల్


భువనగిరిరూరల్

నవతెలంగాణ -ఆలేరురూరల్

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె రెండవ రోజు ఎంపీడీవో ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ జీవో యాబై ఒకటిని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ,అంగన్వాడీ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బూరుగు స్వప్న ,రమ రైతు సంఘం నాయకులు గనగాని మల్లేశం, గడ్డం నాగరాజు జిల్లా అధ్యక్షుడు, కోశాధికారి వీరయ్య, నాయకులు శ్రీశైలం, భూష ,శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెకు భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు ,జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు, కోశాధికారి ఇక్కిరి బీరయ్య ,బుష శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు శుక్రవారం కొల్లూరు గ్రామానికి చెందిన పాల సెంటర్ డైరెక్టర్ గంగరాజుల రామకృష్ణ సొంత ఖర్చుతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు, పార్టీ నాయకులు గ్యాదపాక మధు, కొంతం రాజు, కారోబార్ రమేష్ ,పాల సెంటర్ డైరెక్టర్ అచ్చినీ బిక్షపతి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీకార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా కార్మికులు దీక్ష శిబిరం వద్ద వంటా వార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీపీఐ నాయకులు చిలువేరు అంజయ్య , సీఐటీయూ నాయకులు కొంగరి మారయ్య జేఏసీ నాయకులు ,ముత్యాల చంద్రకాంత్ , జంగయ్య మెరుగు యాదయ్య, లోడ యాదయ్య ,భాస్కర్ ఈశ్వర్ ,చారి, నగేష్ ,సైదులు ,సుశీల ,ముత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : భువనగిరి పట్టణకేంద్రంలో జీపీకార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మాయ కృష్ణ, కార్మికులు, స్కూల్ స్వీపర్లు పాల్గొన్నారు

భూదాన్ పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మల్టీపర్పస్ పేరుతో చాకిరి చేయిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, ఆ పార్టీమండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి ,బుచ్చిరెడ్డి ,మండల కమిటీ సభ్యులు జంగయ్య ,లాలయ్య రమేషు, కృష్ణారెడ్డి ,సాయి, కార్మికులు నరసింహ, గంగయ్య ,భీమయ్య బాబు ,స్వామి, జయమ్మ ,పద్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం రెండోరోజు కొనసాగింది. ఈ సమ్మెలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తూ కార్మికులను విడదీయాలనే ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ సమ్మెలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కార్మికసంఘం నాయకులు గుడ్డేటి పాపయ్య, వెల్వర్తి నర్సింహా, కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగుతుందనీ, కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఐలయ్య, స్వామి, మహేందర్, కోటేష్, నరేష్ , భాగ్య, అనిత, జ్యోతి, కార్మికులు పాల్గొన్నారు.

మండలసర్వసభ్య సమావేశంలో..

ఎంపీపీ, తుర్కపల్లి ఎంపీటీసీ మధ్య వాగ్వివాదం



నవతెలంగాణ- వలిగొండ

ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జనరల్ బాడీ సమావేశంలో తుర్కపల్లి ఎంపీటీసీ తుమ్మల వెంకటరెడ్డి , ఎంపీపీ నూతి రమేష్‌ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇటీవల మండలంలో అన్ని గ్రామాలలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంజూరు చేయించిన పలు అభివృద్ధి పనులన్నిటిని నివేదిక సహాయంతో వివరిస్తుండగా జనరల్ బాడీ సమావేశంలో స్పీచ్ ఇవ్వడం సమావేశ సాంప్రదాయం కాదని ఎంపీపీ నూతి రమేష్ స్పీచ్‌ను అడ్డుకోవడంతో ఇరువురు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అంతకుముందు నీటి పారుదల శాఖ అంశాన్ని సభ్యులు భీమ లింగం కాలువ ఎమ్మెల్యే చొరవతో నీరు చివరి కాలు దాకా నీరు అందుతుందని దానికి ఎమ్మెల్యే సొంత నిధుల వల్లనే కాలువ మరమ్మత్తులు జరిగాయని కొంతమంది సభ్యులు అన్నారు ఈ అంశంపై ఎంపీపీ మాట్లాడుతూ భీమలింగం కాల్వకు గతంలోని టెండర్లు వచ్చినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయక వదిలేశారని దానిని ఇప్పటివరకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని టెండర్లు రద్దు చేయించలేక పోయారన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు ,ఎమ్మెల్యే సహాయంతో పోరాడి సాధించుకోవాలని సూచించారు. తప్ప సొంత నిధులు వెచ్చించారని చెప్పుకోవడం తగదన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు గతం నుండి తనకు తెలుసునని అభివృద్ధి పనులు చెప్పుకోవాలంటే సమావేశం బయట పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవచ్చు అన్నారు. విద్యుత్ శాఖ పై నీటి పారుదల శాఖ పై సర్పంచులు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వాకిటి పద్మ, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా ,ఎంపీడీవో గీత రెడ్డి ,తహసిల్దార్ రమేష్ నాయక్ ,ఎంపీఓ అంజిరెడ్డి ,ఎంపీటీసీలు సామరాంరెడ్డి జ్యోతి, అండాలు, సర్పంచులు లలిత శోభారాణి ఉపేంద్ర, పి ఆర్ ఏ ఈ సుగుణాకర్ రావు ,ఆర్ అండ్ బి రాజశేఖర్ రెడ్డి ,డాక్టర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.లింగోటంలో గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోమ శ్రీనివాస్‌రెడ్డి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మాజీ సర్పంచ్, మాజీ జడ్పటీసీ సోమ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజున యోగా మందిరం ప్రారంభించినట్టు తెలిపారు. అనంతరం సోమ జనార్ధన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సునీతశ్రీకాంత్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్‌గౌడ్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, వార్డుసభ్యులు ఢిల్లీ మాధవరెడ్డి, ఆకుల మధు, వనం సత్యనారాయణ, యోగా టీచర్ పాలకుర్ల పాండు పాల్గొన్నారు.

పెంచిన మెస్‌చార్జీలను అమలుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల పరిధిలో ఉన్న వసతిగృహాలతోపాటు సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్‌చార్జీలను అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్‌చేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మండలకమిటీ సమావేశం మండల అధ్యక్షులు బర్రె రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో మెస్ ఛార్జీలు పెంచుతున్నామని ప్రకటనలు చేస్తూ ఆర్భాటం చేసిందన్నారు. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ మెస్ చార్జీల జీఓ రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమన్నారు. కోవిడ్ తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు చాలా పెరిగాయని, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండలకార్యదర్శి పల్లె శివ, మండలకమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, దోనూరి శ్రావణ్‌రెడ్డి, సాతిరి మనోజ్‌కుమార్, మహేశ్, ప్రకాశ్, విక్రమ్, సాయి పాల్గొన్నారు.

సప్లి విద్యార్థులు దోస్త్‌ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలలో ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులు డిగ్రీ చదువుటకు దోస్త్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మెన్ బాణాల వసంతవెంకటరెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.తమ విద్యాసంస్థలు డిగ్రీ చదువుల ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత లక్ష్యాలను సాధించే విధంగా బోధిస్తున్నామని తెలిపారు. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అనేక విజయాలు సాధించారని ఆమె గుర్తు చేశారు.డిగ్రీలో చేరేందుకు మూడో దశ ప్రక్రియ మొదలైనదన్నారు.తమ కళాశాల ద్వారా మీసేవ కేంద్రాలలో దోస్త్ ద్వారా ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.బీఎస్సీ, బీజీఏ, బీకాం, బీఏ ఇంగ్లీష్ మీడియంలో గ్రూపులు అందిస్తున్నామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెంపటి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా రవీందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని వెంపటి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులుగా కూరపాటి రవీందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి పంపిన నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకే ప్రధానోపాధ్యాయునిగా నియామకమవడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ నేను పనిచేయడం అనేది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.ఎందుకంటే ఇక్కడ నేను విద్యాబుద్ధులు నేర్చుకొని మంచి విద్యను అభ్యసించానని తెలియజేస్తూ..పాఠశాల అభివృద్ధికి అవసరమైన కృషి చేస్తానన్నారు.ప్రభుత్వపాఠశాలలో ప్రయివేట్‌పాఠశాలకు దీటుగా విద్యాబోధన కొనసాగుతుందని తెలిపారు.అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం,పాఠశాల చైర్మెన్ లక్ష్మీనారాయణ ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కర్నాకర్, వీరమల్లు,సుచిత, సురేందర్‌రావు,గోపయ్య,సునీత,బాలయ్య,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



వేగవంతంగా బియ్యం సరఫరా చేయాలి

నవతెలంగాణ-నాగారం

2022 -23 ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యం రూపంలో వేగవంతంగా రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేయాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం మండలపరిధిలోని పస్తాల గ్రామ శివారులో ఉన్న భవాని రైస్‌మిల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వానికి 2022 -23 బియ్యాన్ని త్వరగా సరఫరా చేసే విషయంలో మిల్లును పరిశీలించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్లర్ల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నాగయ్య

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పీవైఎల్ రాష్ట్ర ఎనిమిదో మహాసభలను ఇల్లందు పట్టణంలో నిర్వహించారు. ప్రతినిధుల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన నల్లొండ నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువకులను ఐక్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఉచితంగా ఇచ్చే రెండు జతల యూనిఫామ్స్‌ను శుక్రవారం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నిరుపేదలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజనం, గుడ్లు, నాణ్యమైన భోజనం అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఎల్లమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె రెండోరోజుకు చేరుకుంది.సమ్మెకు సీఐటీయూ మండలకన్వీనర్ సయ్యద్‌రన్‌మియా మద్దతు తెలిపారు.అనంతరం వంటావార్పు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంటి రవి, కార్యదర్శి మైసయ్య, ఉపాధ్యక్షులు మోతిలాల్, దేవదానం, గురువారెడ్డి,వీరాస్వామి, హమీద్, సైదానాయక్, మార్తమ్మ లక్ష్మీ, చైతన్య, సైదమ్మ, క్రాంతిబాయి, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలకేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె రెండోరోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలారామ్మూర్తి, జీపీ కార్మికులు పాల్గొన్నారు.



మోతెలో..



మఠంపల్లిలో...

మోతె : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండోరోజుకుచేరుకుంది.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర,సంఘం మండల ఉపాధ్యక్షులు ఐతపోయిన పరిశ్రమలు, నాగరాజు,టి.అక్కులయ్య, జలగం తిరుపతయ్య, పొడపంగి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మునగాల : మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నాయకులు రవి,బచ్చలకూర స్వరాజ్యం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురవమ్మ, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, ముత్తయ్య, వెంకన్న,రాము,రమేష్, నాగేంద్ర, రేణుక, రాములమ్మ,మరియమ్మ, కుమారి, గోప య్య, సీతారాములు, పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...



మునగాలలో..



ఇంటింటికి సర్వే నిర్వహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలి అని మున్సిపల్ చైర్ ర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో ఆమె పాల్గొని మాట్లాడారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ పట్టణ పరిధి లోని ఇంటింటికి వెళ్లి మునిసిపల్ శాఖ వారు నిర్వహిస్తున్న చెత్త సేకరణ, మురికి కాలువలు నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, తడి పొడి చెత్త వేరు చేస్తున్నారా లేదా అన్న అంశాలపై సర్వే నిర్వహించాలని సూచించారు...ఈ కార్యక్రమం లో వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి , మేనేజర్ రమేష్ , సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి , ఆర్ఓ విజేందర్ రెడ్డి , పౌర వీరయ్య , భవాని , మునిసిపల్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం సూర్యాపేటలోని శివజ్యోతి ఆసుపత్రిలో కాలుకు ఇటీవల శస్త్రచికిత్స చేపించుకొని చికిత్స పొందుతున్నారు. కాగా ఆయన త్వరగా కోలుకోవాలని సూర్యాపేట బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ డా.ప్రభుదాస్ ఆసుపత్రికి విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్ట రాజు యాదవ్, 5వ వార్డు కౌన్సిలర్ షేక్ భాషా, బిఆర్ఎస్ టౌన్ ప్రచార కార్యదర్శి గాయం కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి భరత్, పిన్నని సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్, నాగేశ్వరరావు, సాయి, శరత్, వెంకటేష్, తదితరులు వేర్వేరుగా హాజరై ఎంపీపీని పరామర్శించారు.

మల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం తాపీ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబసభ్యులకు రూ.6 వేల నగదును ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తాపీ యూనియన్ సంఘం సభ్యులు ఈదుల రవిశంకర్, బాబు, మైసయ్య అంజయ్య, శేఖర్ ,మల్లేష్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

జాజిరెడ్డిగూడెంకు చెందిన నర్సింగ భద్రమ్మ ఇటీవల చనిపోగా ఆమె కుటుంబానికి రూ.5 వేలు, నిమ్మల పాపయ్య, మెరుగు వీరమల్లు అనారోగ్యం బారిన పడగా ఒక్కొక్కరి కుటుంబాలకు రూ.5 వేల చొప్పున శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మెన్ నాగరిగారి ప్రీతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను తుంగతుర్తి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మండలఅధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు శిగనసీర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, దాసరి సోమయ్య ,నోముల నరేశ్, ఎల్మకంటి యాదగిరి, కోటమర్తి వెంకన్న, కొమురెల్లి కమటంరాజు, లింగయ్య, లింగమల్లు, కుంభం సత్తయ్య,జెర్రిపోతుల సోమయ్య, బింగి కృష్ణమూర్తి,యాదయ్య,రాములు, శేఖర్ ,కోటి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరుఎస్ : విద్య ఉద్యోగం రాజకీయ సమాన రిజర్వేషన్ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ అన్నారు.మండలకేంద్రంలో ఆ సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మేడి కృష్ణ మాదిగ నాయకులు సురేందర్ మిర్యాల చిన్ని ములకలపల్లి వెంకన్న నరేష్ మహేష్ మధు నాగరాజు బాబు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

తిరుమలగిరి: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.మండలకేంద్రంలోని క్రాస్‌రోడ్‌లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేశారు.మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మందకృష్ణ మాదిగ 59వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,పేరాల వీరేష్, దంతాలపల్లి సోమన్న, పోతరాజు సైదులు, నరాల వీరన్న, సంగపాకప్రభాకర్, పడిశాలప్రశాంత్, వేములవెంకన్న, కందుకూరి శ్రీనివాస్,సోమేశ్వర్,చిన్న సోమన్న,గద్దల రామచంద్రు,అనుదీప్,బోడ వెంకట్,పానగంటి శీను,ఇటుకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల అధ్యక్షులు వంగాల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరుశరాములు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో లింగాలవెంకన్న,మల్లయ్య, రాంపాకఎల్లయ్య, ఇరుగువెంకటయ్య, దేవదాసు, రమేష్, పురుషోత్తం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విద్యార్థులు చదువుల్లో రాణించాలని గణిత ఉపాధ్యాయులు మన్నె వెంకన్న కోరారు.మండలపరిధిలోని లింగాల గ్రామంలో తాను ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూ.3 వేల విలువ గల గ్రీన్ బోర్డును బహూకరించి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వాటిని అన్ని ఉపయోగించుకుని ఈ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కట్టంగూర్

రైతు సంక్షేమం కొరకే ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఐటిపాముల రిజర్వాయర్ వద్ద 100 కోట్ల వ్యయం తో నిర్మించనున్న లిఫ్ట్ ప్రాంతాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. లిఫ్ట్ ఏర్పాటు వల్ల నియోజకవర్గంలో 8 గ్రామాల పరిధిలో సుమారు 8 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటుందని తెలిపారు. ఈ ప్రాంత చిరకాల వాంఛన లిఫ్ట్ ప్రాజెక్టు త్వరలోనే సహకారం అవుతుందని అన్నారు. మరో పది రోజుల్లో మంత్రి హరీష్‌రావు, జగదీశ్ రెడ్డిల చేతుల మీదుగా ఐటిపాముల రిజర్వాయర్ లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, వైస్ ఎంపీపీ గడుచు కోటిరెడ్డి, ఎంపీటీసీ పాలడు హరికృష్ణ, నీటిపారుదల శాఖ డి శ్రీనివాస్, ఏఈ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 59వ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ, మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ మాట్లాడారు. చిన్నారులకు ఉచిత ఆపరేషన్స్,ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగుల, వృద్ధాప్య,వితంతు పెన్షన్ల పెంపు,అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగ భద్రత, మొదలగునవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని తెలిపారు. దండోరా ఉద్యమం ఎస్సీ వర్గీకరణ కోసం నేటికీ పోరాటం కొనసాగిస్తూనే ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిరుమలేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిడిమెట్ల రమేష్ మాదిగ, మర్రిగూడ మండల అధికార ప్రతినిధి కురంపల్లి అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మర్రిగూడ ఉపాధ్యక్షులు వడ్డే రంజిత్ మాదిగ, కోశాధికారి గ్యార సాయి, గ్యార రమణ, ఐరిగి నరేష్, దామేర ఉదయ్, జిల్లా నరేష్, జిల్లా సైదులు, కురంపల్లి అభి, రాములు, వెంకటేష్, తదితరులు, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని చల్లవానికుంట గ్రామానికి చెందిన పసునూరు పరశురాములు శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ వెలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం రూపాయలు 10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాపోతూ దేవేంద్ర సత్యనారాయణ, మండల్ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కే.అబ్బాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జే.యాదగిరి, వార్డు సభ్యులు శ్రీను, మురళి, ముత్యయ్య, పసునూరు గ్రామశాఖ అధ్యక్షుడు జింకల నరేష్, యూ.ఆంజనేయులు, అన్వర్, శివ రాజు, సన్నీ, శివ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవాన్ని నిలుపుకునేలా చేసింది ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే దళిత, గిరిజన, బహుజనుల జాతులు తమ పేరు చివరన కులం పేరు పెట్టుకొని ఆత్మగౌరవాన్ని నిలుపుకునేలా చేసింది ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనని ఎంఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లంకపల్లి నగేష్ మాదిగ, ఎంఎస్పీ నల్లగొండ మండల ఇన్‌చార్జి బొజ్జ దేవయ్య మాదిగ అన్నారు. ఆ సంఘం 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని స్థానిక గొల్లగూడలో, 14వ వార్డు మర్రిగూడలో ఆ సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం మాదిగలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారే తప్ప చిరకాల కోరిక అయిన ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కురుపాటి కమలమ్మ, పెరిక శ్రీనివాసులు, కొత్త వెంకన్న, కత్తుల మారయ్య, దుబ్బ సత్యనారాయణ, మాసారం వెంకన్న, బొజ్జ నాగరాజు, తోరకొప్పుల రాజు, బొజ్జ శంకరయ్య, బీపంగి యాదయ్య, బీపంగి చంటి, మల్లెపాక రాంబాబు, బొజ్జ నాగయ్య, బొజ్జ లింగస్వామి, కొప్పోలు వెంకన్న, బొజ్జ పాండు, బీపంగి అర్జున్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెట్లతో మానసిక వికాసం

నవతెలంగాణ-పెద్దవూర

చెట్లు ప్రకృతి, మానసిక వికాసానికి తోడ్పడుతాయని ఎస్ఐ పరమేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అటవీకరణ కార్యక్రమం హరితహారంలో భాగంగా చిలుకూరు బాలాజీ దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుచే అధికారికంగా ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్, అధ్యాపకులు ప్రియాంక, శృతి రాణి, సంధ్య తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 5వ తేదీన కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో సయ్యద్ సమీనా బేగంను భర్త సయ్యద్ రెహమాన్ మద్యం సేవించి భార్యతో గొడవపడి భార్యను హత్య చేసి పారిపోయిన భర్త శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆదిపట్ల పిఎస్ పరిధిలో ఓ వేప చెట్టుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరికి ముగ్గురు పిల్లలు కావడంతో ఇటు తల్లిని హత్య చేసిన తండ్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. క్షణికావేశంలో భార్యను హత్య చేసిన భర్త ఉరి వేసుకోవడం పలువురిని కల్చివేసింది.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మర్రిగూడ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, ఊరి పక్క లింగయ్య, రాములు, రమేష్ మంజుల, సునీత, లచ్చయ్య, వెంకటేష్, ముత్తయ్య, ముత్తమ్మనరసింహ, నరసింహ, వెంకటయ్య, భారతమ్మ ఊరిపక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలను పరిష్కరించాలని దామరచర్ల మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకి చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బీ.దయానంద్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీనియర్ నాయకులు పాపా నాయక్, గిరిజన సంఘం నాయకులు విజయ్, ఉపాధ్యక్షులు ఎస్కే సుభాని, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, గ్రామపంచాయతీ సంఘం మండల నాయకులు అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి ఏ.సైదులు, కోశాధికారి శబద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : గ్రామపంచాయతీలో వివిధ కేటగిరిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని సీఐటీయూ మండల సీనియర్ నాయకులు జట్టంగి సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రెండోరోజు జీపీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ సర్వయ్య, తెలంగాణ గిరిజన సంఘం టీజీఎస్ కుర్ర శివ నాయక్, కేవీపీఎస్ మండల బాధ్యులు రాంబాబు, హనుమంతు, రంగా, సైదా సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, మండల నాయకులు వెంపటి శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు వెంకన్న, షకీల్, నరసింహ, శేఖర్ తదితరులు ఉన్నారు.

పెద్దవూర : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 6 నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను విచ్చిన్నం చేయాలని చూస్తే సమ్మెను మరింత ఉధృతం అవుతుందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండలం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ హెచ్చరించారు. శుక్రవారం రెండవ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మంగారెడ్డి, వెంకటయ్య, యాదమ్మ, సైదమ్మ , మధు, చెన్నారెడ్డి, కృష్ణ, శీను, శంకర్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే గెలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పాలసీతల కేంద్రం వద్ద కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుడి తండా, హరియాతండ గ్రామాలకు చెందిన రెండు వందల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ పైనే నమ్మకంతో ఉన్నారని, ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్కే పట్టం కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దసరు నాయక్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, గుడి తండా సర్పంచ్ నేనావతాజాలి రాంబాబునాయక్, ఎంపీటీసీ రజిత కన్వర్లాల్, కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు నరికి వేత

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హరితహారం ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసి వందలాది మంది చేత కష్టపడి లక్షలాది మొక్కలు నాటించి పెంచిన చెట్లను ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్లు తన స్వలాభం కోసం నిర్దాక్షిణ్యంగా ఏపుగా పెరిగిన చెట్లను కొట్టివేస్తున్నారు. నాంపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2019 సంవత్సరంలో గుర్రంపోడు రోడ్డు తిప్పనివారిగూడెం నుండి చిట్టెంపహాడ్ సరిహద్దు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా రెండువేల మొక్కల వరకు ఉపాధి హామీ ద్వారా నాటడం జరిగింది. ఆర్ అండ్ బి అధికారుల సూచన ప్రకారం నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రోడ్డు చివర నుండి నాలుగు మీటర్ల దూరంలో నాటారు. గ్రామపంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది సహకారంతో ఆ మొక్కలు పెద్దగా పెరిగి చూడడానికి ఆహ్లాదకరంగా మారి చక్కని వాతావరణం ఏర్పడింది. కానీ నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఇటీవల ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ ఎలాంటి అవగాహన లేకుండా రోడ్డు ప్రక్కనే కరెంటు స్తంభాలు నాటించి ఏపుగా పెరిగిన హరితహారం మొక్కల కొమ్మలను కొట్టివేశారు. ఈనాటిన కరెంటు స్తంభాల వల్ల చెట్టుకు నష్టం వాటిల్లడమే కాకుండా రోడ్డు పక్కన నాటడం వలన ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉన్నది. మనుషులతో గుంతలు తీయించి రోడ్డుకు దూరంగా కరెంటు స్తంభాలు నాటే అవకాశం ఉన్న కాంట్రాక్టర్ మాత్రం రోడ్డు పక్కనే యంత్రాల ద్వారా పనులు చేపిస్తే ఎక్కువ లాభం వస్తుంది అనే దురుద్దేశంతో ప్రజలకు ఇబ్బంది కలిగిన, చెట్లు కొట్టి వేయవలసిన పరిస్థితి వచ్చిన తమకు ఏ సంబంధం లేదు అన్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రక్కనే స్తంభాలు నాటుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మొక్కలు నరకడం చూసిన బాటసారులు, ప్రజలు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్‌పైన ఆగ్రహం వ్యక్తం చేస్తు ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

కే.శేషు కుమార్(మండల పరిషత్ అభివృద్ధి అధికారి)

హరితహారం మొక్కలు కొట్టించిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్‌పై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.



అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు జరిగినటువంటి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఉన్నటువంటి అన్ని గ్రామాలలో సర్పంచులు, కార్యదర్శులు, అధికారులు అందరూ కూడా సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టినటువంటి ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. త్రాగునీటి సమస్య, మౌలిక సదుపాయాలు, అండర్ డ్రైనేజ్ నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు , పాఠశాలల అదనపు తరగతుల గదుల నిర్మాణంవంటి వంటి పనులను వేగవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి. లింగరాజు పల్లి గ్రామం నుండి పొద్దుటూరు వరకు రోడ్డు నిర్మాణం కొరకు 2 కోట్ల 47 లక్షలు రూపాయలు సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యేకు లింగరాజు పల్లి గ్రామం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, ఉప సర్పంచ్ బోడిగె రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బు నరసింహ, గంగాధరి ఆశయ్య, గంధ మల్ల గోపాల్, బ్రహ్మయ్య, నరసింహ, గ్రామ శాఖ లింగస్వామి, గంగ దారి యాదయ్య, రాజు, వెంకటేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా వెంకటేశ్

నవతెలంగాణ- భువనగిరి



బోనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షులు కూడా వెంకటేష్ ను నియమిస్తూ కుంభ అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన భువనగిరి రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు నా మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నియమించినందుకు డిసిసి అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు కృతజ్ఞతలు తెలిపారు పట్టణంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు రాబోయే ఎన్నికలలో భువనగిరి పట్టణంలో కుంభమ అనిల్ కుమార్ రెడ్డికి అత్యధిక ఓట్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

మండలం లోని మసాయి పేట గ్రామంలో శుక్రవారం, యం ఆర్ పి ఎస్ మండల కన్వీనర్ సుంచు ప్రేమ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ పొలిటిబ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ ,జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, ఉపకుల నాయకులు ఓగ్గు కిషన్, చల్లూరి నాగరాజు మాదిగ, యం ఆర్ పి ఎస్ నాయకులు మైలారం మహేష్ మాదిగ, సుంచు చింటూ మాదిగ, సుంచు సంజీవి మాదిగ, సుంచు కృష్ణ మాదిగ సుంచు ప్రవీణ్ మాదిగ, సుంచు శరత్ మాదిగ, సుంచు జస్వంత్ మాదిగ మైలారం బాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మోత్కూరు

బీజేపీ మోత్కూరు మండల కమిటీలో ఇద్దరు నాయకులను నియమిస్తూ ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ కడియం రామచంద్రయ్య శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన గుదే మధుసూదన్ యాదవ్ ను బీజేపీ మండల ఉపాధ్యక్షునిగా, రాగిబావిగ్రామానికి చెందిన జక్కుల రామ్ యాదవ్ ను మండల ప్రధానకార్యదర్శిగా నియమించారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పని చేస్తామని, తమ నియామకం కోసం కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామాలను పరిశుభ్రపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే గ్రామపంచాయతీ పాసింజ కార్మికులతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఇది సరైన విధానం కాదని, జీవో 60 ప్రకారం పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నిర్వహిస్తున్న రెండవ రోజు సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె విరమించవద్దని వారు సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయకుండా కాలయాపన చేయడం తగదు అన్నారు. మల్టీ పరపస్ విధానంతో సిబ్బంది పని చేయలేక పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కు దిగిన గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారని అన్నారు. ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, మత్స్య కార్మిక సంఘం జిల్లా



నాయకులు కందుల హనుమంతు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్ వేరువేరుగా సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కార్యదర్శి నకిరెకంటి రాము, మండల నాయకులు శుభకోటి శ్రీనివాస్ చారి, జింక లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగా సైదులు, ఎండి బాబు, బొడ్డు రమేష్, అంబేద్కర్, కాడె యాదమ్మ, మంచాల రేణుక, కడారి భాగ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఉన్నత విద్యకు భరోసాకస్తూర్బా పాఠశాలలు

నవ తెలంగాణ-మోత్కూరు

ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి ఆడబిడ్డల విద్యకు భరోసా కల్పించిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.1.35 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితితో పాటు పలు రకాల కారణాలతోవిద్యకు దూరమవుతున్న ఆడబిడ్డలకు అన్ని రకాల వసతులు కల్పించి చదివించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేశారని, విద్యార్థినులకు పాఠశాలల్లో మంచి వసతులు కల్పించి విద్యాబోధన చేస్తున్నారన్నారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత కూడా చదువు మానేయకుండా ఉన్నత విద్య అందించడానికి పాఠశాలలకు అనుబంధంగానే ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేశారని, ఆడబిడ్డల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంపొందేలా వృత్తి విద్యా కోర్సులు అందిస్తుందని, వారి ఉన్నతికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. అద్దె భవనాల ఇబ్బందులను తొలగించడానికి పాఠశాలలకు ప్రభుత్వం అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మిస్తుందని, విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న



అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని కోరారు. ఎమ్మెల్యే విద్యార్థినులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల్శైలజ ఎంఈవో మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, జీఈసీవో వి.శ్రీధర్, ఎస్ వో యాదమ్మ, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ధాన్యం బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐకేపీ,సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం సేకరించి నెలలు గడుస్తున్నా వారికి బిల్లులు రాకపోవడంతో ప్రస్తుత వ్యవసాయ సీజన్లో విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విత్తనాల,ఎరువుల కొనుగోలుకు ప్రయివేట్ వ్యక్తుల నుండి లేదా సంస్థల నుండి అప్పులు తెచ్చుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.



బ్లాక్ కాంగ్రెస్ భువనగిరి అధ్యక్షునిగా వెంకటేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు చిక్కుల వెంకటేశం ముదిరాజ్‌కి కాంగ్రెస్ ట భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. వెంకటేష్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలముల జంగయ్య యాదవ్, సీనియర్ నాయకులు అలందాస్ ఆదినారాయణ, చుక్క స్వామి, యువజన నాయకులు చిస్తి పాల్గొన్నారు.



ప్రతి పల్లెల్లో 100 శాతం సీసీరోడ్లు

నవతెలంగాణ- అడ్డగూడూర్

ప్రతి పల్లెలోనూ వంద శాతం సీసీ రోడ్లు పూర్తి చేయడానికి కృషి చేశామని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని చౌళ్ల రామరం గ్రామంలో హెచ్డీఎఫ్ కింద 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లు , 8 లక్షల వ్యయంతో ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. అనంతరం మన ఊరు -మన బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం కంచనపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల భవన నిర్మాణానికి రెండు కోట్ల 35 లక్షల వ్యయంతో కూడిన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య , జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి చైర్మన్ తీపి రెడ్డి మెగా రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్చైర్మెన్చిప్పలపల్లి మహేంద్ర, చౌళ్ల రామరం గ్రామ సర్పంచ్ నిమ్మనగోటి జోజి, కంచనపల్లి గ్రామ సర్పంచ్ కుకునూరు జ్యోతి విష్ణువర్ధన్ రెడ్డి, కస్తూర్బా గాంధీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ (ఎస్. ఓ) సరిత , బోధన బోధనేతర సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించాలి

• కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తహసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారమ్ 6, 6%ూ%, 7, 8 సంబంధించి ఓటరు నమోదు, తొలగింపులు, సవరణలు, బదిలీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు 15.07.2023 చివరి తేదీ అని, వచ్చిన దరఖాస్తులను 27.07.2023 తేదీ లోగా పరిష్కరించాలని, తేదీ. 21.08.2023 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ (డ్రాఫ్ట్ పబ్లికేషన్) వెలువడుతుందని, తుది ఓటరు జాబితా 04.10.2023 తేదీన వెలువడుతుందని తెలిపారు. నూతనంగా ఓటరుగా నమోదు అయ్యే వారికి 18 సంవత్సరాలు పూర్తి కావడానికి 01.10.2023 కటాఫ్ తేదీ అని తెలిపారు. గత జనవరి ఒకటవ తేదీ నుండి ఇప్పటి వరకు 6949 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 3684 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 3265 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు విచారించి పరిష్కరించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరూ ఓటు హక్కు కలిగేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కెవి ఉపేందర్ రెడ్డి, డిఆర్డిఓనాగిరెడ్డి, ఎస్.సి కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తహశీల్దార్ సురేష్ లు పాల్గొన్నారు.





వెంకటేశ్వరరాజుకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా కోన్రాజు వెంకటేశ్వరరాజు రెండవసారిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు, లగ్గాని మురళి ,మాజీ సర్పంచ్ కూల నర్సింలు, నాయకులు అం దే అఖిల్ ,పెండ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని మంతపురి గ్రామంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70 మంది వృద్ధులకు చేతి కర్రలను ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సుశీల దేవి శుక్రవారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పారుపల్లి లావణ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,పసుల సతీష్ రెడ్డి, చెక్క జయ రాములు ,బిట్కూరి మంగ పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-గుండాల

బీఆర్ఎస్ మండల నాయకులు,సుద్దాల ఎంపీటీసీ పాయిలి కవిత భర్త పాయిలి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వరంగల్‌లో ఉన్న శ్రీనివాస్‌ను శుక్రవారం ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ.ఖలీల్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి రైతుబంధు సమితి మండల కన్వీనర్ గడ్డమీది పాండరి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ బండారు శ్రీనివాస్,తాండ్ర శోభన్ బాబు ఉన్నారు.



ఎజాజ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులుగా ఎజాజ్ ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, ఆలేరు పట్టణంలో శుక్రవారం ఆ పార్టీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జుకంటి సంపత్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్,సాయిగూడెం అధ్యక్షులు బీమాగాణి ప్రభు, వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులు రావులకోలు అనిత 25 వేల 500,కునగళ్ల సైదమ్మ 22 వేల 500,జక్కుల కవిత 20 వేల రూపాయల చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. చెక్కుల మంజూరికి సహకరించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకన్న,సర్పంచ్ జక్కుల భిక్షమయ్య,ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్త,మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్య నాయకులు కునగళ్ల గణేష్, వంగూరి అనిల్, ఉప్పుల మచ్చగిరి, కారుపోతుల సాయి కుమార్, మొగులయ్య, లింగయ్య, ఉప్పలయ్య, వెంకన్న, లింగయ్య, సోములు తదితరులు పాల్గొన్నారు.



రైలు ప్రయాణికులను బస్సుల్లో తరలిస్తున్న రైల్వే సిబ్బంది

నవతెలంగాణ-రామన్నపేట

బొమ్మాయిపల్లి - పగిడిపల్లి గ్రామాల మధ్య పలక్ నామ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శుక్రవారం తగలబడిపోవడంతో గుంటూరు వైపు నుంచి సికింద్రాబాద్ కు వెళ్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ రైలును రామన్నపేట రైల్వేస్టేషన్లో నిలిపి ప్యాసింజర్లందరినీ ఆర్టీసీ బస్సుల్లో హైదరాబాద్ కు రైల్వే సిబ్బంది సురక్షితంగా తరలించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు నిలిపివేయడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఏమైంది అంటూ ఆరా తీస్తూ నిరీక్షించారు. మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడక తప్పలేదు. కొందరు ఇంకా ఆలస్యం అవుతుండడంతో సొంతంగా వాహనాలను మాట్లాడుకొని హైదరాబాద్ కు వెళ్లారు. నాలుగున్నర గంటల సమయంలో ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను తరలించారు. సుమారు ఐదున్నర గంటల పాటు ప్రయాణికులు నిరీక్షించి ఇబ్బంది పడుతూ అసహనాన్ని గురయ్యారు.

భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

• రాష్ట్ర భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం నాడు ఆయన జిల్లా కలెక్టరతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్దికరణ, ధరణి కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని, లక్ష లోపు చెల్లించాల్సిన దరఖాస్తుదారులకు సైతం నోటీసులు జారీ చేసి త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జీఓ 58 క్రింద లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల లోపు అర్హులను ఎంపిక చేయాలని, అలాగే జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల లోపు పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, నాగలక్ష్మి లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా వెంకటేశ్వరరాజు



నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా రెండవసారి కోన్రాజు వెంకటేశ్వరరాజు ఎన్నికయ్యారు.ఈ సంద ర్భంగా వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు గదపాక మల్లేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కాసాగాల రమేష్ , జిల్లా అధ్యక్షులు సంగి స్వామి ,అందే సుధాకర్ ,ముద్దపాక కృష్ణ, కందుల స్వామి, ఉప్పాలి రాజు, రామచెర్ల సిద్దులు, యాదగిరి ,రాజు, శ్రీకాంత్ ,శ్రావణ్ ,కుమార్, కిష్టయ్య, శీను, బాలయ్య, నర్సింగరావు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులను సకాలంలో నడిపించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని వివిధ గ్రామాలకు విద్యార్థుల సమయానుగుణంగా బస్సులను నడిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కల్వకుంట్ల లోకేశ్ శుక్రవారం ఆర్టీసీ కంట్రోలర్‌కు వినతి పత్రం అందజేశారు. బస్సుపాస్ కౌంటర్‌ను ప్రతినెల సుమారుగా 15 రోజులు తెరిచి ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

